శ్రీరాంపురం గ్రామంలో ఆ రోజూ తెల్లవారినట్టే. ఉషోదయం ఇక అట్టే దూరంలో లేదు. కాని నరసారాజు గారికి తన బతుకే చీకటిమయంఅయిపోం ంనట్టుంది. ఒట్లు ఎన్ని తేడా వున్నా; వున్న ంపదవి కాస్తా వూడిపోయింది. తానిప్పుడు గ్రా ంనికి పాత ప్రెసిడెంటు. అందుకు విచారి ంచీ లాభం లేదని తెలుసు. కాని, ఎదురుగ ండా వివిటీ కైరేతీ సంత! గొర్రెలమంద దిగినట్టు ఆడామగా పళ్లిగ్గా గోచీ విప్పి కు ర్చున్నారు. నివేశనం అంతా పాయిఖానా దిభై పోయింది. గొంతు చించుకుని కేకలు వేసి ఒక్కరూ కదల్లేదు పైగా ఆ మనల్ది, రాజుగారి గావుకేకలకు పూర్తిగా గుండారెక్కి ముఖాన్ని కప్పేసుకుంది. ఎదుటపడ్డ దృశ్యం తో ఆయన తల దిమ్మెత్తిపోయింది.

చెంబులు పట్టుకు కూర్చున్న వాళ్ళక దేహబాధ తీర్చుకోవడం తప్పని పనే. ఈ తంతు తను స్వయానా కొని తెచ్చుకున్నట్టే వుంది.

నివేశన స్థలానికి దక్షిణ దిక్కున వున్న సుభద్రమ్మ గారి ఐదెకరాల అంటుమామిడి తోట తన చేతులారా నరికించి, యీ ప్రజలకు ఉపకారం కోసం ముందుకు పోతే యిప్పుడు మునలంలా తయారయింది. ఊరికి తూరుపు దిక్కున వున్న మామిడితోట చుట్టూ కోరడి గట్టు మీద నానాజాతి వృక్షాలు ఏపుగా ఎదిగి వుండేవి. నేరేడు, ఉసిరిక, చింత, కుంకుడు విస్తారంగా పెరిగి ఎందరికో ఉపకరించేవి. తోటలో సువర్ణరేఖ, కలక్టరు, బంగినపల్లి, హిమాయుద్దీన్, జహాంగీర్; మొదలు పలురకాల మామిడి చెట్లు, ద్వారపూడి, తగరంపూడి కిత్తుబర్తి రకాల సపోటా చెట్లు; జామ, గులాబ్‌జామ్ రసవుసిరిక మొదలగు పండ్లజాతులతోనూ, రకరకాల పుష్పజాతులతోనూ తోట కన్నుల పండుగగా వుండేది. వెలగచెట్టు ముక్కలో గుండం దగ్గర చెట్టుకింద పండి అత్తముగ్గిన విలగపళ్ళు రాలితే తెల్లవారకమునుపే ఏరి తెచ్చుకునేవారు. సువాసనలు వెదజల్లే తెల్లని ముంచురేకుల్లాంటి బొగడపూలు దండలు గుచ్చుకొని మెడలో వేసుకొని చిందులు తొక్కి చిన్నప్పుడు తిరిగేవారు. అది చిన్నప్పటి మాట. ఇప్పుడప్పుడే అరవయ్యో పడి దగ్గర పడిపోతుంది. సుభద్రమ్మగారు పెళ్లై కాపురానికి వచ్చేసరికే ఆవిడ మావగారు తోట వేయించేరు. ఆవిడిప్పుడు తొంభై ఏళ్ళ ముసలి తొక్కు. సుభద్రమ్మగారికి లేక లేక ఇద్దరు కొడుకులు కలిగేరు. మనవళ్ళను చూడకుండానే మావగారు కన్ను మూసేరు. ఆయనకాలంలో కాయిదా ఇంతా అంతా కాదు. "ఇంటిబద్ద పట్టుకొని తోటలోకి కాకిని గూడా రాకుండా కాపాడి పెంచిన తోట" అని సుభద్రమ్మగారు చెబుతూ వుండేవారు. నరసరాజుగారు చిన్నప్పుడు సుభద్రమ్మ గారి కొడుకులతో కలసి తోటలో కోతి కొమ్మచ్చి ఆడుకునేవారు. చిలక్కొట్లు చిరుపింజలు తెంపుకుని ఉప్పుకారం ముంచుకొని పళ్లు పులిసే వరకూ తినేవారు. పక్వానికొచ్చిన పళ్ళు రాలినప్పుడు ఏరి తెచ్చుకునే వారు. పరువుకొచ్చిన కాయలు దింపి సుభద్రమ్మగారు కావు వేసి పచ్చని ఫలాలు ఊరందరికీ పంచి యిచ్చేవారు.

తోటకు తూరువు దిక్కున ఊరకోనేట్లో దిగి ఈత కొట్టేవారు. దానికి మరికాస్త దూరంలో మంచినీటి కోనేరు వుంది. అదే అప్పట్లో వూరందరికీ మంచి నీటి కోనేరు. ఆ నీలాటిరేవు సుభద్రమ్మగారి తోటకూ నివేశన స్థలానికీ మధ్య నున్న గోరిజగుండా ఊరంతటికీ సాగేది. చావిట్లో కూర్చొని ఉదయం సాయంకాలం కూండలూ బిందెలూ లెక్కపెట్టడం చిన్నప్పుడు ఎంతో సరదాగా వుండేది. నివేశనానికి చుట్టుకట్టగా వేసిన బ్రహ్మజెముడు పుష్పించి తేనెటీగల్ని ఆకర్షించేది. వాటి ఝుంకారం ఇంకా తన చెవుల్లో ధ్వనిస్తున్నట్టే వుంది.

ఊరికి ఇంకా దక్షిణ దిక్కున,



# ఏనుగుకి చావులేదు



## భూసపాటి కృష్ణంరాజు కథ

పశ్చిమదిక్కున వున్న మురగడి పొలం తనదే. పిడికెడు బుగ్గి వెయ్యక్కర్లేకుండా బంగారం పండి ఇంటికొచ్చేది. ఆ పొలాన్ని ఆనుకొని వున్న మురగడి కాలువ వర్షం పడగానే ఊరి పెద్ద చెరువుని చేపకప్పలా ఓ పొంగు పొంగి చెరువు నింపేది. చెరువు గట్టునా, గర్భంలోనూ అరగడి మీద పెరిగిన తుమ్మవనం పక్షుతో కిలకిల లాడుతూ వుండేది. చెట్లనిండా పిట్టల గూళ్ళు కట్టుకొని, గుడ్లుపెట్టి, పొదిగి, పిల్లల్ని చేసేవి. తనను ఆసరాగా పెట్టుకొని ఇప్పుడా చెట్లన్నీ ఊరిప్రజలే కొట్టుకొని బూడిద చేసి మట్టిలో కలుపుకున్నారు. చెట్లున్నప్పుడు వాటి నీడను అరగడి మైదానం మీద నాలుగు జిల్లాలకు పేరు మోసిన గొర్రెపోతు పందేలు, కోడిపందేలు వారం వారం తను పెద్దమనిషిగా వుండే జరిపించేవారు. ఇప్పుడు పక్షులూ లేవు. పందేలూ లేవు. అసలు నిలవడానికి నీడే లేదు.

ఊళ్ళో ముఖ్యమైన నాలుగు వీధులు కావు కులస్థులవి. రెండు వీధులు గొల్లలవి- వారే యాదవులు. మురగడి కాలువగట్టున ఏతవీధి, సాకలివీధి, మంగలవీధీను. అంటు మామిడి తోట పడమటి కట్ట నానుకొని సాలె వీధి తెలగావీధీ వున్నాయి. ఊరికి ఉత్తరాన మాలపల్లె. పల్లెలో నాలుగు గుడిశలు మాదిగపేట. ఊరిమధ్య పేరుమోసిన రామకోవెల. కోవెల్లో కొదండరాముడి భజనచెట్టు ఊరికి తూరుపు దిక్కున తోటకు ఉత్తరాన క్షత్రియుల లోగిళ్లు పదికంటే ఎక్కువ లేవు. లోగిళ్ల ఎదుట పెద్ద చావిడీ చావిడి ఎదురుగానే నివేశనం. అందులో రావిచెట్టూ వేపచెట్టూ. వాటి నీడను కూర్చొనేందుకు -పడుకురాళ్ళు. ఇదీ ఆ వూరి సూక్ష్మరూపం.

ఇంకా తూర్పున బంగారమ్మ గుడి. పడమట దుర్గాలమ్మ, పైడితల్లి అమ్మవార్లు పాతవారే. ఈ మధ్య కొత్తగా మజ్జిగెరమ్మ, జైసంతోషిమాతలు కూడా వెలిసేరు. తను పంచాయితీ పదిహేనేళ్ళు నడిపించేరు. వీధులు బాగు పడ్డాయి. దీపాలు వేయించడం నూతులు తవ్వించడం, స్కూలు బిల్డింగు కట్టించడం కూడా జరిగేయి. పందేలకూ, పండగలకూ, ఎలక్షన్లకూ, పబ్బాలకూ మురగడి పొలం అమ్మకం అయిపోయింది. పెద్దచెరువు ఇస్తువా కూడా రాజకీయానికేచేయి మారిపోయింది. ఆస్తి అడుగంటినా విచారించక దర్జా పద్దు దిగని తన మీదకే ఏమిటీ ప్రళయం!

ఊరు విడచి పట్నం వాసం పట్టిపోయిన సుభద్రమ్మగారి కొడుకులిద్దర్నీ నానా తంటాలు పడి ఒకటికి పది సార్లు పెద్దలను తీసుకువెళ్ళి వారి మీద వత్తిడి తెచ్చి వార్ని వప్పించి, ఐదెకరాల తోటలో చెట్టూ పుట్టా సమూలంగా కొట్టించేసి మట్టం చేసి, ప్రభుత్వం వారి సహాయంతో గ్రామస్థులకు ఇళ్ళు కట్టుకొనే స్కీము సేంక్షన్ చేయించి శత్రువర్గమని, తన వర్గమని తేడా లేకుండా అందరికీ ఇళ్లస్థలాలు వంపిణీ చేయించేరు. గ్రామంలో ఇళ్లు లేనివారు, వున్నవారు కూడా ఆ జాగాలో కొంపలు కట్టుకున్నారు. కొత్త ఊరు వెలసింది.

ఇపుడు ఊరిప్రజ యావత్తూ రోజూ ఇళ్ళు కట్టడం పనులకు పట్నం వెళ్ళిపోతున్నారు. తాపీపనివాడు ఒక్కడు కూడా వుండని గ్రామంలో ఈ రోజు రెండువందలమంది తాపీ మేస్త్రీలు వందలకొద్దీ హెల్పర్లూ, ఆడకూలీలు, మగ కూలీలు అంతా సైకిళ్ళెక్కి పనులకు పోతున్నారు. సాయంకాలం గూటికిచేరి జనంతో ఊరి సారాకొట్టు కిటకిటలాడిపోతుంది. కష్టపడి తెచ్చిన డబ్బంతా గవర్నమెంటు సారాయూపంలో మింగేస్తుంది. సారాపాటలు, పోటీల్లో ధర పెరిగిపోయింది. వ్యవసాయం పనులకి చేసే కూలి గిట్టుబాటుకాక కూలికి రావడం మానేసారు. పంటలు పండించే స్తోమత ఓపిక లేక భూములు కొర్నున్నాయి. జనానికి కాస్త దూరం నడిచే ఓపిక చచ్చింది. నెత్తిన బరువు మొయ్యడం నామోషీ. తనలాంటి వారి మీద విశ్వాసం పోయినట్టే, తన డబ్బుతిని ఎదుటి పార్టీ వార్ని గెలిపించేరు. గ్రామానికి తన మాజీ ప్రెసిడెంటు. ఇంతలోనే ఇంత జులుమా! ఇంటిముందే ఈ రొచ్చేమిటి!

ఊరూ వాడా జనాభా పెరిగిపోయింది. తన చిన్నప్పుడు తెల్లవారుఝామున లేచి ఊరుకి దూరంగా పొలాల వైపు చెరువుల వైపూ, బందల వైపు మైలు దూరం నడిచి బహిర్భూమికి వెళ్ళేవారు. మనుషుల్లో భయం, భక్తి, సిగ్గు సెరం వుండేవి. ఇంత బరితెగించి అడామగా ఒక్క దగ్గరే గుండార్లెత్తుకుని కూర్చొనే ఇప్పటి స్థితికి తనే కారణంలా వుంది. పచ్చని చెట్లు, చెట్ల కింద మురుగ ధ్వంసంచేసిందెవరు? తనే కదా! అవును తనే! ప్రజాసేవకీ, దేశసేవకీ గుర్తింపుగా తన ఇంట్లోనే మరుగుదొడ్డి ప్రసాదించేరు.

పట్నం పరిసరాలు గాని, పల్లె పరిసరాలు గాని ఎక్కడ చూస్తే అక్కడ పచ్చని చెట్టూ పుట్టా నరికి, తెల్లని రాళ్ళు పాతిపెట్టి, హద్దులు తీర్చి దిద్ది అమ్మకందార్లు సొమ్ము చేసుకుంటున్నారు. హైవేలో ప్రయాణం చేస్తున్నపుడు అందరికీ కనిపించేవి ఆ దృశ్యాలే! తెల్లని రాళ్ళూ, భూమి; గిరగిరా తిరుగుతూ గుండారెత్తి

కూర్చున్న ముసలిదానిలా కనిపిస్తూనే వున్నాయి. పదవుల్లో వున్న ప్రభువులకే పట్టని ఈ పాకీ పరిస్థితికి పరిష్కారం పదవి పోయిన తనకెలా సాధ్యం?

నరసరాజుగారి ఎదురుగుండా కూర్చున్న వారంతా వారి బాధ కాస్త తీరినట్టుంది. ఒక్కొక్కరూ లేచి సన్నసన్నగా జారుకున్నారు. ముసలమ్మ మాత్రం ఇంకా లేవలేదు. దానికి తోడు ఎవరూ వున్నట్టులేరు. ఎవరన్నా చెయ్యి ఊత ఇస్తేగాని లేవలేదేమో! విదేశహస్తమైనా, స్వదేశహస్తమైనా ఒక చేరుపువుంటేనే గాని ముసల్ది లేవలేదు. ఎవరికి తప్పినా తనకు మాత్రం తప్పనట్లుంది. ముసల్ది వూగిపోతూ ఆపసోపాలు పడిపోతుంది. ఇంకాస్సేపు వుంటే చచ్చేట్టు గూడ వుంది.

నరసరాజుగారు అట్టే ఆలస్యం చెయ్యలేదు. చావిడిదిగి చిలకట్టు ఎగ్గట్టి, చిటికలో ఆమెను చేరుకున్నారు. ఒరిగిపోతున్న దాన్ని అమాంతం రెండుచేతులా ఎత్తి నిలబెట్టారు. ప్రక్కన పడిపోయిన కర్ర చేతి కందించారు. ముసల్ది నడ్డివంపుతో కాస్త బోరవంచుకొని కాళ్లమీద నిలుచుంది. ముసుగు తీసి తలమీద కెత్తి, కుడిచెయ్యి కళ్ళముందు కనుబొమ్మలమీద ఆన్చి నరసరాజు గారి మొఖంలోకి సూటిగా చూస్తూ... "నాబాబు నాబాబె! నూరేళ్లు నువు బతకాల బాబు, పేనాలు పాలొచ్చిందాన్ని బతికించి వున్నెం కట్టుకున్నావు. నాకొడుకా! నీకం నూరేళ్ళాయుస్సు" అని మెల్లగా కొత్త [?]రు వైపు సాగిపోయింది. నరసరాజుగారు చావిడివైపు తిరిగి నాలుగడుగులు వేసేసరికి తూర్పున సూర్యోదయం కూడా అయిపోయింది. ఆ లేత కిరణాలు నరసరాజుగారి ముఖం మీద పడి జిగేల్‌మన్నాయి.

# నా దేశపు రాజధాని

ఇది నా దేశపు రాజధాని!

ఇదివొక కథ! ఇది వొక కావ్యం!
ఒక నిత్య నూతన సినిమా!
మానభంగాలు! హత్యలు!
దొంగతనాలు!
దొరతనపు దోపిడీలు!
ఈనాటి సినిమాల మసాలాలు
దొరికిన చోటు ఈ నగరపు చీకటి కూపాలు!

ఇది నా దేశపు రాజధాని!
రోజు రోజుకీ ఇక్కడ
చరిత్ర పునరావృత్తమవుతుంది!
రాజకీయ కల్మషాల దుర్గంధాలనుంచి
ఉద్భవిస్తాయి ఇక్కడే బోఫోర్సు సంస్కారాలు!
రోడ్లమీద పేరుకున్న మురికి కూపాలనుంచి
పైకి లేస్తాయి కలరాలు, మశూచికాలు,
మెనంజైటీసులు, మలేరియాలు, మరెన్నో!

ఇది నాదేశపు రాజధని!
ఇక్కడ అడుగు పెట్టేచాలు తెలుస్తాయి!
కుతిమ సంస్కారాల లోతులు!
జీవన ప్రమాణాల ఎత్తులు!
దేశాలు తిరుగుతూ
ఉత్సవాలు చేస్తున్నాం మనం!
కోట్లు కోట్లు ఖర్చు పెట్టి మన తాతలు
త్రాగిన నేతుల గూర్చి గొప్పలు చెప్పుకుంటున్నాం!

ఇది నా దేశపు రాజధాని!
మంచినీళ్ళు లేక మురికి నీళ్ళు తాగి
రోగాల పాలయ్యే అభాగ్యుల్ని
అరక్షణం తల్చుకోలేని మనం
మన పూర్వీకులు మనకి మిగిల్చిన
సంస్కృతీసుమ సౌరభాల్ని ఆస్వాదిస్తున్న మనం
ముందు తరాల కోసం మిగిల్చే,
అస్తి ఈ మహాంధకార నాగరికతా ప్రతిబింబం!
ఈ నగరం! నా దేశపు రాజధాని!

—డా॥ కల్లూరి శ్యామల